నిండు నూరేళ్లు వర్ధిల్లాలి !

- ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు
- కేక్ కట్ చేసి సంబురాలు..
- రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ
- దీవించిన పలువురు నేతలు, ప్రజాప్రతినిధులు..


వికారాబాద్‌లో కేక్ కట్‌చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్



కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యేలు పంజుగుల రోహిత్‌రెడ్డి, కొప్పుల మహేశ్‌రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

వికారాబాద్, జూలై 24 : బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టిన రోజు సందర్భంగా బుధవారం వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్ తన నివాసంలో పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అనంత్‌రెడ్డి, గోపాల్, మాజీ సర్పంచ్‌లు కమాల్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు విజయ్ కుమార్, అశోక్, దేవదాసు, సుభాన్‌రెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిగి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం ఆయనకు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో కేటీఆర్‌ను కలిసిన మహేశ్‌రెడ్డి ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

తాండూరు: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలను బుధవారం తాండూరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వ హించారు. తాండూరు పట్టణంతో పాటు తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండల పరిధిలో కేటీఆర్ జన్మదినం సందర్భంగా నేతలు కేక్ కట్ చేశారు. తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి హైదరాబాద్‌లో కేటీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయ రంగంలో కేటీఆర్ పురోగతి సాధించాలని, బంగారు తెలంగాణ కల సాకారం కావాలని ఆకాంక్షించారు. జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ రాజూగౌడ్ మాట్లాడుతూ కేటీఆర్ జన్మదినం తెలంగాణకు పండుగ రోజన్నారు. కేటీఆర్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉంటూ రాజకీయాల్లో మరింత ఉన్నత స్థానం పొందాలని పేర్కొన్నారు.

కొడంగల్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో కేటీఆర్‌ను కలిసి పుష్పగుచ్చంతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సలీం తదితరులు పాల్గొన్నారు.

ధారూరు: రాష్ట్ర మాజీ మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు సంద ర్భంగా ధారూరు మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. పార్టీ నాయకులు కేక్‌కట్ చేసి, అనంతరం కేజీబీవీ పాఠశాలలోని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, చంద్రమౌళి, రాములు, సంతోష్‌కుమార్, జైపాల్ రెడ్డి, అంజయ్య, గోవిందర్‌రాజ్‌గౌడ్, సుధాకర్ గౌడ్, వెంకట్ రాంరెడ్డి, మహేష్‌కుమార్, నర్సిం హులు,రాజు, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

మర్పల్లి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.. కేక్ కట్‌చేసి తినిపించుకున్నారు.. అనంతరం ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పూడూరు: పూడూరు మండలం నీలగిరి కేఫ్ వద్ద మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ మల్లేశం, సీనియర్ నాయకుడు దేవనోనిగూడెం వెంకటయ్య, బీఆర్ఎస్ మండల యువజన విభా గం అధ్యక్షుడు కె.ప్రవీన్ కుమార్, మహబుబ్‌అలీ, శివకుమార్, ఎల్.సత్యనారా యణ, బాలయ్య, అంజయ్య,దర్శన్‌లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి పలువురికి స్వీట్లు పం చారు. వీరితో పాటు రవి, ఖరీం, నాగు, శ్రీశైలం, సన్నీ, శివరాము పాల్గొన్నారు.

కులకచర్ల: చౌడాపూర్ మండల పరిధిలోని మందిపల్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు మఠం రాజశేఖర్ ఆద్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చెన్నయ్య, నాయకులు సుధీర్, వెంకటయ్య, కృష్ణయ్య, కేశవులు పాల్గొన్నారు.

తాండూరు: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

పూడూరులో ...

ధారూరు కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

మర్పల్లిలో..

చౌడాపూర్ మండల పరిధిలోని మందిపల్ గ్రామంలో..

వన మహోత్సవంపై అవగాహన కల్పించాలి


విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న డీఆర్‌డీవో శ్రీనివాస్

నవాబుపేట, జూలై24: వన మహోత్సవంలో భాగంగా నవాబుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల అవరణలో విద్యార్థులతో కలిసి డీఆర్‌డీవో శ్రీనివాస్ బుధవారం మొక్కలు నాటారు. అనంతరం డీఆర్‌డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ మొక్కలను నాటి సంరక్షిస్తే కలిగే ప్రయో జనాలను గూర్చి గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అధికారులు కూడా మొక్కల వల్లన కలిగే ఉపయోగాలను ప్రదర్శన రూపంలో తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనురాధ, కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి, ఎంపీవో విజయ్ కుమార్, ఏపీవో లక్ష్మీదేవి, సూపరింటెండ్‌ంట్ అజయ్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పడకేసిన పారిశుధ్యం

తట్టేపల్లి పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్తచెదారం

పెద్దేముల్, జూలై 24 : మండల పరిధిలోని తట్టేపల్లి గ్రామ పంచాయతీలో రెండు నెలలుగా పారిశుధ్య పనులను చేపట్టకపోవడంతో గ్రామ ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. తట్టేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మొత్తం 10 వార్డులు ఉన్నాయి. అసలే వర్షాకాలం పైగా పారిశుధ్య పనులను చేపట్టకపోవడంతో ఆయా కాలనీల ప్రజలు రోగాలబారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. నీటి ట్యాంకులను కడిగించడం లేదు, మురుగు కాలువలను శుభ్రం చేయలేదు, ఇండ్ల మధ్యలో ఉన్న కలుపు మొక్కలను తొలగించడం లేదు. పాఠశాల ఆవరణలో చెత్త చెదారం నిండిపోయిందని, కాలనీల్లో ప్రధాన అంతర్గత రోడ్లపై మురుగునీరు నిలుస్తుందని దీంతో ఎక్కువ మొత్తంలో దోమలు, ఈగలు ప్రబలి రోగాల పాలవుతున్నామని గ్రామస్తులు, విద్యార్థులు వాపోతున్నారు. ఇదే విషయమై పలుమార్లు స్థానిక గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకుని పోయినా ఫలితం లేదన్నారు. ఇంత జరుగు తున్నా తట్టేపల్లి గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఇతర అధికారులు గ్రామం వైపునకు కన్నెత్తి చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి కైనా సంబంధిత ఉన్నతాధికారులు తట్టేపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, ప్రజా సమస్యలపై నిర్లక్ష్యంగా ఉన్న అధికారులపై, సిబ్బందిపై చర్యలు తీసుకొని తట్టేపల్లి గ్రామస్తులు కోరు తున్నారు.

పాఠశాల ముందు రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

వర్షాలతో పత్తి పంట పాడైంది

పెద్దేముల్, జూలై 24 : వారం రోజుల నుంచి విస్తారంగా కురిసిన వర్షాలకు పెద్దేముల్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో పత్తి పంట దెబ్బతింది. పెద్దేముల్ మండలంలో వ్యవసాయ అధికారుల వివరాల మేరకు రైతులు సుమారు 13,500 ఎకరాల్లో పత్తి పంట పండిస్తున్నారు.అయితే గత వారం రోజుల నుంచి పెద్దేముల్ మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో ఎడతెరపి లేకుండా వర్షాలు కురిశాయి. దీంతో చెరువులు, వాగులు,వంకలు నిండడంతో పాటు అక్కడక్కడ కొన్ని గ్రామాల్లో వివిధ రకాల పంట పొలాల్లో వర్షపు నీరు నిలిచి పంటలు పాడైయ్యాయి. మండలంలో ఎక్కువ మొత్తంలో పత్తి పంట పాడై పోయింది. పత్తి పంటలో నీరు నిల్వ లేకుండా తగు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులు రైతులకు సూచిస్తున్నారు.

మండలంలో 13,500 ఎకరాల్లో సాగు


మారేపల్లి గ్రామ శివారులో పత్తి పంటలో నిలిచిన వర్షపు నీరు

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

ధారూరు,జూలై 24; రైతులు రైతు బీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలని ధారూరు వ్యవసాయ విస్తరణ అధికారి సంజువ్ రాథోడ్ అన్నారు. బుధవారం ధారూరు మండల పరిధిలోని రాంపూర్ తండాలోని రైతులకు రైతు బీమాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ధారూరు రైతు వేదికలో రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు జూన్ 28 తేదీ వరకు కొత్తగా పట్టపాసు బుక్ వచ్చిన వారు, గతంలో రైతు బీమాకు దరఖాస్తు చేసుకోనివారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గతంలో రైతు బీమా చేసుకున్న రైతులు రైతు బీమాలో మార్పులు చేర్పులు ఆధార్ కార్డులో కానీ, నామిని చనిపోతే మార్పుల కొరకు మాత్రం చివరి తేదీ జూలై 30వరకు అని తెలిపారు. 14ఆగస్టు 1965 నుండి 14ఆగస్టు 2006 మధ్య కాలంలో పుట్టిన రైతులు మాత్రమే ఈ రైతు బీమాకి అర్హులు అన్నారు. రైతు బీమా కొరకు కావలసిన దృవ పత్రాలు (1)దరఖాస్తు ఫారం, (2) రైతు పట్టాదారు పాసు బుక్, (3) రైతు ఆధార్ కార్డు జిరాక్స్, (4) నామిని ఆధార్ కార్డు జిరాక్స్ లతో స్వయంగా తమ తమ క్లస్టర్ రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారికి దరఖాస్తును అందజేయలన్నారు.

పూడూరు: నూతనంగా పట్టాపాస్ బుక్ వచ్చిన అర్హులైన రైతులు 2024-25 సంవత్సరానికి గాను రైతు బీమా కోసం దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి తులసీరాం పేర్కొన్నారు. పూడూరు మండల పరిధిలోని 31 గ్రామ పంచాయతీలో భూమి పట్టా పాస్ బుక్ పొందిన రైతులు 18నుండి 59 సంవత్సరాల వయస్సు ఉన్న వారు రైతు వేదికలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. రైతు బీమాలో ఏదైన పొరపాట్లు ఉంటే సవరణ కోసం ఈ నెల 30వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు.

దరఖాస్తులను స్వీకరిస్తున్న ఏఈవో సంజువ్ రాథోడ్

మండల డిప్యూటీ తహసీల్దార్ బదిలీ..

పెద్దేముల్, జూ24: పెద్దేముల్ మండల డిప్యూటీ తహసీల్దార్ కె.మహేశ్‌కుమార్ బుధవారం బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి.పెద్దేముల్ మండలంలో డిప్యూటీ తహసీల్దార్ గా మహేష్ కుమార్ 21 ఏప్రిల్ 2022 నుంచి 24 జులై 2024 వరకు విధులు నిర్వహించారు. ప్రస్తుతం సాధారణ బదిలీల్లో భాగంగా కోట్ పల్లి మండల తహసీల్దార్ కార్యాలయానికి డిప్యూటీ తహసీల్దార్ హోదాలో బదిలీ అయ్యారు. బదిలీ అయిన మహేశ్‌కుమార్‌కు ఉన్నతాధికారులు కోట్‌పల్లి మండల డిప్యూటీ తహసీల్దార్‌తో పాటు కోట్ పల్లి, బంట్వారం మండలాల ఫుల్ అడిషనల్ చార్జి తహసీల్దార్‌గా బాధ్యతలను అప్పగించారు.

బషీరాబాద్ ఎంపీడీవోగా యాదయ్య బాధ్యతలు

బషీరాబాద్, జూలై 24 : బషీరాబాద్ ఎంపీడీవోగా గాలి యాదయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న రాఘవులు రెండు రోజుల క్రితం బదిలీపై వెళ్లగా, యాలాల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీవో విధులు నిర్వహిస్తున్న యాదయ్యకు ప్రభుత్వం ఏఫ్ఏసీగా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

బంట్వారం ఎంపీవోగా నాగరాజు..

బంట్వారం, జూలై 24 : మండల ఎంపీవోగా పి. నాగరాజు బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈయన వికారాబాద్ ఎంపీవోగా విధులు నిర్వహించారు. ప్రభుత్వం బదిలీలు చేపట్టడంతో ఇక్కడ పని చేస్తున్న ఎంపీవో విజయ్‌కుమార్, సూపరింటెండెంట్ సుశీల్‌కుమార్ షిండే, జూనియర్ అసిస్టెంట్ షఫీ బదిలీపై వెళ్లారు. ఎంపీవో విజయ్‌కుమార్ నవాబ్‌పేట్‌కు, సూపరింటెండెంట్ సుశీల్‌కుమార్ షిండే ధారూర్‌కు, జూనియర్ అసిస్టెంట్ షఫీ మర్పల్లి మండలానికి వెళ్లారు. దీంతో వారి స్థానంలో ఇక్కడికి ఎంపీవోగా నాగరాజు , జూనియర్ అసిస్టెంట్‌గా రాధిక బదిలీపై మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలనందిస్తానన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

అసంపూర్తి రోడ్డును పూర్తి చేయాలి

ఆందోళన చేస్తున్న పీఎన్‌పీఎస్ నాయకులు

కులకచర్ల, జూలై 24 : కులకచర్లలో అసంపూర్తిగా ఉన్న రోడ్డును పూర్తి చేయాలని పీఎన్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్ అన్నారు. బుధవారం కులకచర్ల మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న రోడ్డు దగ్గర ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులకచర్ల చిన్న గేటు దగ్గర నుంచి పెద్ద గేటు వరకు అసంపూర్తిగా ఉన్న రోడ్డును పూర్తి చేయాలని డిమాండు చేశారు. రోడ్డు మరమ్మతులు ప్రారంభించకుంటే ఈ నెల 28 కులకచర్ల పెద్ద గేటు చౌరస్తా దగ్గర పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఎస్‌పీఎస్‌నాయకులు రాంచంద్రయ్య, బచ్చయ్య, హరి, సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థినుల నిజాయితీ

దొరికిన రూ.30వేలు బాధితుడికి అందజేత



పరిగి, జూలై 24: పరిగిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న ఇద్దరు విద్యార్థినులు తమ నిజాయితీని చాటుకున్నారు. రోడ్డుపై తమకు దొరికిన డబ్బులు ప్రిన్సిపాల్ సమక్షంలో బాధితుడికి అందజేశారు. వివరాల్లోకి వెళ్తే పరిగిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం చదువుకుంటున్న పరిగికి చెందిన ఆశాజ్యోతి, గౌరిలకు తుంకుల్‌గడ్డ స్టేజీ దగ్గర మంగళవారం రూ.30వేలు దొరికాయి. వాటిని కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్‌కు ఇచ్చారు. ఇదిలావుండగా మంగళవారం సాయంత్రం విద్యార్థినులు బస్సు కోసం వేచి ఉన్న సమయంలో ఓ వ్యక్తి వచ్చి డబ్బుల కోసం వెతకసాగారు. ఏమైందని అడుగగా తమ తండ్రి, చిగురాల్‌పల్లి గ్రామానికి చెందిన జహంగీర్‌కు సంబంధించిన రూ.30వేలు పోయాయయని యువకుడు చెప్పగా, డబ్బులు తమకు దొరికాయని, వాటిని ప్రిన్సిపాల్‌కు అందజేసినట్లు విద్యార్థినులు చెప్పారు. జహంగీర్‌కు సంబంధించిన డబ్బులని తేలడంతో వాటిని బుధవారం ప్రిన్సిపాల్ విజయకుమార్ సమక్షంలో జహంగీర్‌కు విద్యార్థినులు అందజేశారు. విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

బొంరాస్‌పేట, జూలై 24 : మండలంలోని చౌదర్‌పల్లి, బొంరాస్‌పేట మండల కేంద్రంలో పోచమ్మతల్లి బోనాల పండుగను బుధవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా అమ్మవారి దేవాలయానికి వెళ్లి ప్రదక్షిణలు చేశారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని పోచమ్మతల్లిని ప్రార్థించారు

పాఠశాలల్లో ఘనంగా క్రీడా దినోత్సవం

బొంరాస్‌పేట, జూలై 24 : శిక్షా సాప్తహ్‌లో భాగంగా బుధవారం మూడవ రోజు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులతో ఉపాధ్యాయులు రకరకాల ఆటలు ఆడించారు. విద్యార్థులు ఉత్సాహంగా ఆటలు ఆడుతూ గడిపారు. మండలంలోని పలు పాఠశాలల్లో వనమహోత్సవం నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా మొక్కలు నాటారు.

పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా

రాహుల్‌నాయక్‌ను సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయుడు దేవుల

కులకచర్ల, జూలై 24 : హన్యనాయక్‌తండా పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తానని అఖిల భారత బంజారా సేవా సంఘం అధ్యక్షుడు రాహుల్‌నాయక్ అన్నారు. బుధవారం కులకచర్ల మండల పరిధిలోని హన్యనాయక్‌తండాలో ప్రధానోపాధ్యాయుడు దేవుల ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు తనవంతుగా సాయం అందిస్తానని తెలిపారు. విద్యార్థులను అన్ని విధాలుగా ఆదుకుంటామని, పాఠశాలలో సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పెన్నులు, నోటు పుస్తకాలు, పెన్సిల్స్ కిట్టును, బహుకరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్సింహులు, గ్రామస్తులు రాంచందర్, అంగన్‌వాడీ టీచర్ అనురాధ, నర్సింగ్‌నాయక్, రవి, రామ్, రమేశ్, శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client namely 1) **Mrs.K.N.S.G.PADMA RANI** (Aadhar No.5439 2588 1848) W/o. K.R.L.S.N. Murthy and 2) **K.R.L.S.N. Murthy** (Aadhar No. 5195 8558 9510) S/o.Late K. Nageswara Rao are purchasing the Property bearing Agriculture Land area admeasuring **Ac.0-18 Gts,** in Sy No.91/ఉ/1, Situated at **"SHABAD VILLAGE",** SHABAD Mandal, CHEVELLA Division, Ranga Reddy District, Telangana State from it's Legal Owner and peaceful Possessor namely **THONTA VENKATAIAH**, S/o. Sri Thonta Ramaiah, R/o. H.No.5-64/1 SHABAD, Ranga Reddy District, Telangana State and my Client has also paid substantial sale consideration amount to the above said seller for purchase of above said property.

Any person/s or any organization is having any right, title, interest, claim, Road widening issues, FTL Land Issue, Assigned Land Issue or any other Govt. Side issues, Prior Agreements, Token Advances, Civil issues, Neighbour issues, Family issues, Charge or Demand or any type of other issues on the aforesaid Property may intimate their objections in writing with relevant documents to contact me in below mentioned address within **TEN (10) DAYS** from the date of this publication or else my client will proceed with sale transaction and also Registering the above said Property in my client favour at concerned Registration office, thereafter no claims of whatsoever nature shall not be entertained.

Sd/- S.VENKAT RAO M.Com, LL.B.
ADVOCATE
Plot No.1, KONDAPUR "X" ROAD,
SERILINGAMPALLY, HYDERABAD.
Cell: 9848247466